
Washington State Department of HEALTH

COVID-19 వ్యాక్సిన్ల గురించిన మరింత సమాచారం కోసం ఈ QR కోడ్‌ని స్కాన్ చేయండి:



# COVID-19 నుండి రక్షణ పొందడానికి వ్యాక్సిన్ వేయించుకోవడం

**అప్‌డేట్ చేయబడిన 2023-2024 COVID-19 వ్యాక్సిన్లు సురక్షితమైనవి, ప్రభావవంతమైనవి, అలాగే 6 నెలలు ఆపైబడిన ప్రతిఒక్కరి కోసం సిఫార్సు చేయబడ్డాయి.**

5-64 ఏళ్ల మధ్య ఉన్న చాలామంది అప్ టు డేట్‌గా ఉండడం కోసం, అప్‌డేట్ చేయబడిన 2023-2024 ఒక డోసు తీసుకుంటే సరిపోతుంది.

- 6 నెలల-4 ఏళ్ల పిల్లలు COVID-19 వ్యాక్సినేషన్ విషయంలో అప్ టూ డేట్‌గా ఉండాలంటే, కొత్త 2023-2024 COVID-19 వ్యాక్సిన్‌ను 1 కంటే ఎక్కువ డోసులు తీసుకోవాల్సి రావచ్చు.
- 65 ఏళ్లు ఆపైబడిన వయోజనులు అప్‌డేట్ చేసిన 2023-2024 COVID-19 వ్యాక్సిన్‌ని 4 నెలల విరామంతో 2 డోసులు తప్పనిసరిగా వేయించుకోవాలి.
- ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే 6 నెలలు ఆపైబడినవాళ్లు 3-డోసుల సిరీస్‌ను పూర్తి చేయాలి మరియు చివరి డోసు తీసుకున్న కనీసం 2 నెలల తర్వాత, కొత్త 2023-2024 అదనపు డోసులు తీసుకోవాల్సి రావచ్చు.

## ప్రస్తుతం ఏ COVID-19 వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి?

### Pfizer-BioNTech/Comirnaty

2023-2024 ఫార్ములా, 6 నెలలు ఆపైబడినవాళ్లు*

### Moderna/Spikevax

2023-2024 ఫార్ములా, 6 నెలలు ఆపైబడినవాళ్లు*

### Novavax

2023-2023 ఫార్ములా, 12 ఏళ్లు ఆపైబడినవాళ్లు

**Comirnaty మరియు Spikevax అనేవి mRNA వ్యాక్సిన్ల బ్రాండ్ పేర్లు. ప్రస్తుతం ఇవి 12 ఏళ్లు ఆపైబడినవాళ్ల కోసం ఆమోదించబడ్డాయి. Pfizer మరియు Moderna mRNA వ్యాక్సిన్‌లనేవి 6 నెలలు ఆపైబడినవాళ్లకోసం ఆమోదించబడ్డాయి.*

MARCH 2024 DOH 348-782 Telugu

## COVID-19 వ్యాక్సిన్ తీసుకున్న సమయంలో వేరే వ్యాక్సిన్లు కూడా తీసుకోవడం సురక్షితమేనా?

సురక్షితమే. వేరే వ్యాక్సిన్లు తీసుకునే సమయంలో COVID-19 వ్యాక్సిన్‌ను కూడా తీసుకోవచ్చు. సిఫార్సు చేయబడిన ఇతర వ్యాక్సిన్లను COVID-19 వ్యాక్సిన్‌ను వేర్వేరు సమయాల్లో వేసుకోవాల్సిన అవసరం లేదు. COVID-19 వ్యాక్సిన్ అపాయింట్మెంట్ ఉన్నప్పుడే సిఫార్సు చేయబడిన ఇతర వ్యాక్సిన్లు వేయించుకోవడానికి మంచి అవకాశం దొరుకుతుంది.

## అప్ టూ డేట్‌గా ఉండడం కోసం నా చిన్నారి ఎన్ని డోసులు తీసుకోవాలి? ?

ఇప్పటివరకు వ్యాక్సిన్ వేయించుకోని 6 నెలలు – 4 ఏళ్ల పిల్లలు కొత్త 2023-2024 Moderna COVID-19 వ్యాక్సిన్ 2 డోసులు లేదా కొత్త 2023-2024 Pfizer COVID-19 వ్యాక్సిన్ 3 డోసులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

గతంలో వ్యాక్సిన్ వేయించుకున్న 6 నెలలు – 4 ఏళ్ల పిల్లలు కొత్త 2023-2024 Moderna లేదా Pfizer COVID-19 వ్యాక్సిన్ 1 లేదా 2 డోసులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు (ఎప్పుడు తీసుకోవాలి మరియు ఎన్ని డోసులు తీసుకోవాలనేది గతంలో తీసుకున్న COVID-19 వ్యాక్సిన్[ల] మీద ఆధారపడి ఉంటుంది).

5 ఏళ్లు ఆపైబడిన పిల్లలు కొత్త 2023-2024 Moderna లేదా Pfizer COVID-19 వ్యాక్సిన్ కనీసం 1 డోసు తీసుకుంటే, COVID-19 వ్యాక్సిన్ విషయంలో వారు అప్ టూ డేట్‌గా ఉంటారు.

వ్యాక్సిన్ వేయించుకోని 12 ఏళ్లు ఆపైబడినవాళ్లు 3 వారాల విరామంతో 2 డోసుల 2023-2024 Novavax COVID-19 వ్యాక్సిన్‌ని అనుబంధంగా వేయించుకోవడానికి అర్హులు.

గతంలో COVID-19 వ్యాక్సిన్ వేయించుకున్న 12 ఏళ్లు ఆపైబడినవాళ్లు (మరియు ఇప్పటివరకు 2023-2024 mRNA COVID-19 వ్యాక్సిన్ వేయించుకోనివాళ్లు) 2023-2024 Novavax COVID-19 వ్యాక్సిన్ 1 డోసుని అనుబంధంగా వేయించుకోవడానికి అర్హులు.

ఒక మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే 6 నెలలు ఆపైబడిన పిల్లలు 3-డోసుల సిరీస్‌ను పూర్తి చేయాలి మరియు వారి చివరి డోసు తీసుకున్న కనీసం 2 నెలల తర్వాత, కొత్త 2023-2024 COVID-19 వ్యాక్సిన్ ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ డోసు(లు) అదనంగా తీసుకోవచ్చు.

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.

## COVID-19 వ్యాక్సిన్ల కోసం డబ్బు చెల్లించాలా?

18 ఏళ్లు మరియు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ Childhood Vaccine Program (చైల్డ్‌హుడ్ వ్యాక్సిన్ ప్రోగ్రామ్) (ఇంగ్లీష్ మాత్రమే) క్రింద, COVID-19 వ్యాక్సిన్లు పూర్తి ఉచితంగా అందుబాటులో ఉంటాయి. మీకు ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆరోగ్య బీమా ఉన్నట్లయితే, మీకు వ్యాక్సిన్ ఇచ్చేవాళ్లు బీమా సంస్థ నుండి వ్యాక్సిన్ అడ్మినిస్ట్రేషన్ ఫీజు రాబట్టడానికి వారికి బిల్లు పంపించవచ్చు.

ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థల నుండి ఇన్సూరెన్స్ తీసుకున్న 19 ఏళ్లు ఆపైబడినవాళ్లు పూర్తి ఉచితంగా COVID-19 వ్యాక్సిన్లు పొందవచ్చు. Coronavirus Aid, Relief, and Economic Security Act (CARES Act, కరోనావైరస్ ఎయిడ్, రిలీఫ్, అండ్ ఎకనామిక్ సెక్యూరిటీ యాక్ట్) (ఇంగ్లీష్ మాత్రమే) ప్రకారం, ప్లాన్లు మరియు ఇష్యూవర్లు తప్పనిసరిగా Food and Drug Administration (FDA, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) అనుమతి ఇచ్చిన లేదా ఆమోదించిన ఏదైనా COVID-19 వ్యాక్సిన్‌ని వాటి అనుమతి లేదా ఆమోదం వచ్చిన వెంటనే వాటికయ్యే ఖర్చును ఎలాంటి ఖర్చు భాగస్వామ్యం కోరకుండా భరించాలి.

తక్కువ ఇన్సూరెన్స్ కలిగిన మరియు ఇన్సూరెన్స్ లేని వయోజనులు Bridge Access Program (బ్రిడ్జ్ యాక్సెస్ ప్రోగ్రామ్) (ఇంగ్లీష్ మాత్రమే) ద్వారా, COVID-19 వ్యాక్సిన్‌ని పొందవచ్చు. ఈ ప్రోగ్రామ్‌కు వాషింగ్టన్ అంతటా ఎంపికచేసిన కొన్ని ఫార్మసీలతో మరియు అదనపు అడల్ట్ వ్యాక్సిన్ ప్రొవైడర్లతో భాగస్వామ్యం ఉంది. Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) కి చెందిన Bridge Access Program అనేది ఆరోగ్య బీమా లేని మరియు బీమా ఉన్నా COVID-19 వ్యాక్సిన్ ఖర్చులన్నిటికీ కవర్ లేని వయోజనులకు ఉచితంగా COVID-19 వ్యాక్సిన్‌లు అందిస్తోంది. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఉచిత COVID-19 వ్యాక్సిన్‌లు డిసెంబర్ 31, 2024 వరకు అందుబాటులో ఉంటాయి. Bridge Access Programలో పాల్గొనే స్థలాల కోసం, దయచేసి vaccines.gov (ఇంగ్లీష్ మాత్రమే)ని సందర్శించండి.

### సంప్రదించండి

Covid.Vaccine@doh.wa.gov
360-236-3642

COVID-19 వ్యాక్సినేషన్ కోసం వైద్య మార్గదర్శనం - https://www.cdc.gov/vaccines/covid-19/clinical-considerations/interim-considerations-us.html#covid-vaccines

Childhood Vaccine Program - https://doh.wa.gov/public-health-healthcare-providers/public-health-system-resources-and-services/immunization/childhood-vaccine-program

CARES Act - https://www.dol.gov/sites/dolgov/files/EBSA/about-ebsa/our-activities/resource-center/faqs/aca-part-50.pdf

Bridge Access Program - https://www.cdc.gov/vaccines/programs/bridge/index.html

Vaccines.gov - https://www.vaccines.gov/